క్లుప్తంగా

వర్షాధార పంటల సాగు విస్తీర్ణంపై సర్వే



కొమరబండలో సాగు వివరాలు నమోదు చేసుకుంటున్న వ్యవసాయాధికారులు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో వర్షాధారంతో సాగయ్యే పంటల విస్తీర్ణంపై గురువారం వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహించారు. గ్రామంలో చెరువులు, కుంటలు, బోర్లు, బావులతో పాటు వర్షాధారంతో సాగవుతున్న పంటల వివరాలు, సాగు విస్తీర్ణాన్ని అధికారులు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షణాధికారి జ్ఞానేశ్వరీదేవి, ఏఓ పి.రజిని, ఏఈఓ చాంద్‌బీ, రైతులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీ గోదా పద్మావతి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశం మూర్తికుంభ ఆరాధన, హస్తాక్ష్యరీ మూల మంత్ర హోమం, ధ్వజారోహం తదితర పూజలు నిర్వహించారు. నివేదన, మంగళాశాసనం అనంతరం తీర్థప్రసాదాల వినియోగం గావించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం



తాళిబొట్టు చూపుతున్న పూజారులు

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ 23వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం గ్రామంలో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యడవల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పూజారులు విజయాచార్యులు, వినయ్‌చార్యులు, స్థానిక పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో దొంగతనంపై విచారణ జరిపించాలి



రాయినిగూడెం పీఏసీఎస్ కార్యాలయాన్ని సందర్శిస్తున్న సీపీఎం నాయకులు

గరిడేపల్లి : మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం కార్యాలయంలో జరిగిన దొంగతనంపై పలు అనుమానాలు ఉన్నందున సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కీతవారిగూడెంలో గల రాయినిగూడెం పీఏసీఎస్ కార్యాలయాన్ని సీపీఎం నాయకులతో కలిసి సందర్శించి మాట్లాడారు. దొంగతనం చేసింది ఇంటి దొంగల పనినా లేక గుర్తు తెలియని వ్యక్తుల అనేది కనిపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం నాయకులు తుమ్మల సైదయ్య, శ్రీను, వెంకన్న, నారాయణ, లక్ష్మయ్య, సత్యం, భిక్షం, వీర స్వామి, మాణిక్యచారి, రామ్మూర్తి తదితరులున్నారు.

శ్రీవారి సేవకు గరిడేపల్లి మహిళలు



ఆలయంలో పూజలు నిర్వహించిన మహిళలు

గరిడేపల్లి : మండల కేంద్రానికి చెందిన 30 మంది మహిళలు తిరుమల తిరుపతిలో శ్రీవారి సేవలు చేసేందుకు గురువారం తరలివెళ్లారు. ముందుగా స్థానిక శివాలయం, శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలలో సేవ చేసేందుకు ఆన్‌లైన్ టికెట్లు బుకింగ్ చేసుకున్నామని తెలిపారు. ఈనెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తిరుమలలో స్వామివారి ఆలయంలో సేవలలో తాము పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఊరూరా చెరువుల పండుగ



మునగాల : మాధవరంలో చెరువుల పండుగలో పాల్గొన్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు



మఠంపల్లి : గుర్రంబోడుతండా వద్ద వేములూరు జలాలలో బతుకమ్మను వదులుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, తదితరులు



నేరేడుచర్ల : నర్సయ్యగూడెంలో ఎమ్మెల్యేకు చేపలు అందజేస్తున్న మత్స్య సొసైటీ చైర్మన్



పాలకవీడు : బొత్తలపాలెం చెరువులో బతుకమ్మను వదులుతున్న ఎమ్మెల్యే, మహిళలు



కోదాడరూరల్ : రెడ్లకుంటలో బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న సర్పంచ్ లీలా, వైస్ ఎంపీపీ రాణి

మునగాల : తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ మాధవరం గ్రామ పరిధిలోని ఊరచెరువు వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, కోటిన్నర ఎకరాలకు సాగునీరు అందించే విధంగా చేసిన ప్రయత్నాలు ఫలించాయన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్.భూపాల్‌రెడ్డి, తహసీల్దార్ జవహర్‌లాల్, నీటి పారుదల శాఖ అధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

నేరేడుచర్ల : సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నర్సయ్యగూడెంలో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. కోలాటాలు, బతుకమ్మలు, బోనాలతో చెరువు వద్దకు వెళ్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మిషన్ కాకతీయ పథకంతో చెరువులు అభివృద్ధి చెందాయన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు అవుతున్నప్పటికీ ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకోవడంతో పనులు ఆలస్యం అవుతున్నాయన్నారు. నర్సయ్యగూడెం చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మత్స్య సొసైటీ చైర్మన్ పేరబోయిన వీరయ్య ఎమ్మెల్యేకు మృగశిర కార్తె సందర్భంగా చేపలను అందజేశారు. కార్యక్రమంలో మన్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, ఐబీబీఈ అమరేందర్‌రెడ్డి, ఎంపీడీఓ శంకరయ్య, కౌన్సిలర్ అ లక సరితసైదిరెడ్డి, బాషా, సాయిరాం, చిత్తలూరి సై దులు, రమేష్‌బాబు, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్, రైతులు, మత్స్య సొసైటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తాగు, సాగు నీటికి ప్రాధాన్యం

మఠంపల్లి : తెలంగాణ ప్రభుత్వం తాగు, సాగునీటికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుర్రంబోడుతండా పరిధిలోని వేములూరు వాగు వద్ద నిర్వహించిన చెరువుల పండుగలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో ర్యాలీగా వాగు వద్దకు వెళ్లి పూజలు చేశారు. అనంతరం బతుకమ్మలకు వాగులో వదిలారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయన్నారు. మండలంలో రూ.3.895 కోట్లతో మిషన్ కాకతీయ అభివృద్ధి పనులు, రూ.6.59 కోట్లతో చెక్‌డ్యాం పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని యాతవాకిళ్ల, బక్కమంతులగూడెం, పెదవీడు, మఠంపల్లి, చౌటపల్లి, తదితర గ్రామాలలో చెరువుల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు విందు భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీకొండా నాయక్, జెడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీపీలు లక్ష్మీవెంకటనారాయణ, కొండానాయక్, సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనరసింహరాజు, క్రిష్ణవేణి, విజయకుమారి, సయ్యద్‌బీబీ, వెంకయ్య, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, అధికారులు, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సాగునీటి రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

గరిడేపల్లి : సాగునీటి రంగాల అభివృద్ధే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన లక్ష్యమని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో చెరువుల పండుగను సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ముందుగా మహిళలు కోలాటంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ కన్మంతరెడ్డి వనజ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, ఎంపీటీసీ కడియం స్వప్న, ఉప సర్పంచ్ సైదాబిరాజ మహ్మద్, వీరయ్య గౌడ్, గ్రామ కార్యదర్శి రేణుక, ఏపీఎం మధు, సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, కొలిపాక నారాయణ, మన్నెం రామ్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వీబీకేలు, సిబ్బంది ఉన్నారు.

చెరువుల వద్ద సందడి

చిలుకూరు : మండల కేంద్రంతో పాటు, బేతవోలు, చెన్నారిగూడెం, జెర్రిపోతులగూడెం, నారాయణపురం, కొమ్ముబండతండా, మాధవగూడెం, కొండాపురం, సీతారాంపురం గ్రామాల్లో గురువారం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువుల వద్ద బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో చెరువుల వద్ద సందడి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా..

కోదాడరూరల్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బోనాలు, బతుకమ్మలతో బొడ్రాయిల వద్ద పూజలు నిర్వహించి చెరువుల వద్దకు వెళ్లి బతుకమ్మలను వదిలారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామంలో భారీ ర్యాలీ

హుజూర్‌నగర్‌రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగు, తాగునీరుకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని వేపలసింగారం సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి అన్నారు. గురువారం వేపలసింగారం గ్రామంలో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, మత్స్యకారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చెరువుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బతుకమ్మలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు వెళ్లి చెరువుల పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెడ్పీటీసీ సభ్యురాలు బాణాల కవిత, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చింతలపాలెం మండలంలో గురువారం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలతో చెరువుల వద్దకు వెళ్లి బతుకమ్మ ఆడి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మలను చెరువులలో వదిలారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని అమీనాబాద్, త్రిపురవరం, కిష్టాపురం, వాయిలసింగారం, శాంతినగర్, లకారం, అనంతగిరి, చనుపల్లి, పాలారం గ్రామాలలో చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, అధికారులు కోలాట నాట్యాలు, బతుకమ్మలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మహిళలు చెరువు కట్టలపై కట్టమైసమ్మలకు బోనాలు చెల్లించి, బతుకమ్మలను చెరువులో వదిలారు. ఎంపీడీఓ పరిమి విజయ, ఇరిగేషన్ డీఈ రాంప్రసాద్, ఏఈ జీవన్, సర్పంచ్‌లు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని రామాపురం గోపాలరావు చెరువు, కందిబండ ఊరచెరువు, మేళ్లచెరువులోని నాగుల చెరువు, రాఘవాపురంలో తోటసముద్రం చెరువుల వద్ద చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువుల వద్ద మహిళలు బతుకమ్మ ఆడారు. అనంతరం విందు భోజనాలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్‌రావు, డీఈ స్వామి, ఏఈఈ శ్రీనివాస్, ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళలు పాల్గొన్నారు.

మోతె : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని సిరికొండ, రావిపహాడు గ్రామాల్లోని చెరువుల వద్ద గురువారం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పాలకవీడు : దేశంలో ఏ రాష్ట్రం సాధించలేని అభివృద్ధిని తెలంగాణ సాధించిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బొత్తలపాలెంలో నిర్వహించిన చెరువుల పండుగలో పాల్గొని మాట్లాడారు. చెరువుల పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ, కోలాటం, బోనాలతో చెరువు వద్దకు వెళ్లి గంగమ్మకు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరారెడ్డి, అంజిరెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి, ఉపేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



చిలుకూరు : చెన్నారిగూడెం చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న ఎంపీపీ, అధికారులు, ప్రజాప్రతినిధులు



గరిడేపల్లిలో చెరువుల పండుగలో ఎమ్మెల్యే సైదిరెడ్డి, మహిళలు, ప్రజాప్రతినిధులు



మేళ్లచెరువులో చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు, అధికారులు, ప్రజాప్రతినిధులు



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో



నడిగూడెం : చాకిరాలలో..



హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారంలో

మెగా లోక్ అదాలత్ సభ్యుల నియామకం



హనుమంతరావు



మల్లికార్జునరావు



సంధ్య

కోదాడఅర్బన్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10న కోదాడ కోర్టులో నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యామ్‌సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్యలు గురువారం ఒక ప్రకటనలో కోరారు. మెగా లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను రాజీ చేసుకుని కక్షిదారులు తమ సమయాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవాలని సూచించారు. ఈ మెగా లోక్ అదాలత్ నిర్వహణకు సభ్యులుగా పీడీఎం కోర్టుకు తమ్మినేని హనుమంతరావు, ఆవుల మల్లికార్జునరావు, ఏడీఎం కోర్టుకు ఎన్.పద్మ, ఎం సంధ్యలను అదాలత్ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు.

అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో గురువారం కోదాడ పట్టణం నయానగర్‌కు చెందిన వి.ప్రేమ్ శ్రీనివాసరావు తన పుట్టినరోజు సందర్భంగా తన మిత్రుడైన మండలంలోని నరసింహాపురం గ్రామానికి చెందిన నారాయణ కళాశాల అధ్యాపకుడు కిన్నెర నాగరాజు సహకారంతో వృద్ధులు, మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ, ఆశ్రమ నిర్వాహకురాలు నాగరెడ్డి విజయమ్మ పాల్గొన్నారు.

బహుజనులకు సామాజిక న్యాయం జరగాలి

నడిగూడెం : దళిత, బహుజనులకు సామాజిక న్యాయం జరగాలని బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంపటి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడారు. ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో దళితులపై రోజు రోజుకూ దాడులు పెరుగుతున్నాయన్నారు. ఉ ద్యమ ఆకాంక్షలు నెరవేరక అట్టడుగు వర్గాలపై వేధింపులు పెరిగాయన్నారు. బహుజన హక్కు ల సాధనకు ఏకం కావాలని పిలుపునిచ్చారు.

శాస్త్రోక్తంగా బొడ్రాయి ప్రతిష్ఠ



బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవంలో పాల్గొని పూజలు చేస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాన్ని గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, గణపతి పూజ, పుణ్యాహవచనం, గర్తన్యాసం, మూర్తి దర్శనం, అధివాహన హోమం, మధ్యాహ్నం 2 గంటలకు మహాపూర్ణాహుతి, యజ్ఞేశ్వరపూజ, అష్టదిక్షు బలి ప్రధానం, కలశోధ్యాసనం, అవబందం, ఆశీర్వచనం, పండిత సత్కారం, యజ్ఞప్రసాద వియోగం తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, ఎంపీటీసీ చీకూరి రాజారావు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

నేరేడుచర్ల: సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని జిల్లా సెక్టోరియల్ అధికారి వై. రాంబాబు కోరారు. గురువారం నేరేడుచర్ల, దిర్శించర్లలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమాన్ని పర్యవేక్షించి మాట్లాడారు. మన ఊరు–మన బడి, మన బస్తీ –మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వసతులు సమకూరుతున్నాయన్నారు. కార్యక్రమంలో నేరేడుచర్ల, దిర్శించర్ల జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్‌రావు, బట్టు మధు, కట్టా మాధవి, ఉపాధ్యాయులు శ్రీదేవి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, శ్రీధర్, యాదగిరి, స్వాతి, విజయ, జనార్దన్, సైదులు, రోషిరెడ్డి పాల్గొన్నారు.



నేరేడుచర్లలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సెక్టోరియల్ అధికారి రాంబాబు

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నేరేడుచర్ల : ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రజలంతా ఐక్యతతో చేపట్టిన శ్రీకోదండ రామాలయం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన జీయర్‌స్వామి భక్త బృందం వేదపండితుల మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి నేరేడుచర్లకు చెందిన రాచకొండ సీతారామ నరసయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు తహసీల్దార్ కార్యాలయం సమీపంలో 18 కుంటల భూమిని విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రజల భాగస్వామ్యంతో రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఆలయం నిర్మించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, పాలకీడు ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, ఆలయ కమిటీ సభ్యులు కొణతం సత్యనారాయణరెడ్డి, రాచకొండ నాగ మాధవ్, మధు, ప్రసాద్, గోపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడికి పంపాలి



నడిగూడెం : తెల్లబెల్లిలో బడిబాటలో పాల్గొన్న సర్పంచ్ వెంకటనర్సయ్య, ఉపాధ్యాయులు



హుజూర్‌నగర్ : బడిబాటలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నడిగూడెం : బడి ఈడు పిల్లలను బడికి పంపాలని తెల్లబెల్లి గ్రామ సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య కోరారు. గురువారం మండల పరిధిలోని గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం అభివృద్ధి చేసిందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.భిక్షం, ఎం.శ్రీనివాసరావు, సైదా రావు, సీఆర్పీ నందిగామ రామారావు, వీఓ లాల్ సాహెబ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని గోవిందపురం పరిధిలో గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు జాతరలు ప్రతీక

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

మోతె : సంస్కృతి, సంప్రదాయాలకు జాతరలు ప్రతీకలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రావిపహాడ్‌లో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014కు ముందు రాష్ట్రంలో జాతరలను పట్టించుకున్న నాథుడే లేరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కోటేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలకు సిద్ధం



బస్టాండ్ సెంటర్‌లో ముస్తాబైన ఆంజనేయస్వామి దేవాలయం



పాత చిలుకూరులో బొడ్రాయి ఏర్పాటు చేయనున్న ప్రదేశం

- ముస్తాబైన ఆలయాలు
- 10, 11 తేదీల్లో ప్రత్యేక పూజలు
- 12న విగ్రహాల ప్రతిష్ఠాపన

చిలుకూరు : చిలుకూరు మండల కేంద్రంలో శనివారం నుంచి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు గురువారం ఆలయాల కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 10, 11 తేదీలలో ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు తదితర పూజా కార్యక్రమాలు, 12 తేదీన బొడ్రాయి, దేవతల విగ్రహాల ప్రతిష్ఠ ఉంటుందన్నారు. చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లో నిర్మించిన వీరాంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభంతో పాటు నూతన విగ్రహాల ప్రతిష్ఠ, పాత చిలుకూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ముత్యాలమ్మ ఆలయాలు, చెన్నకేశవ ఆలయం వద్ద బొడ్రాయి ప్రతిష్ఠ, తిరపతమ్మ తల్లి దేవాలయం, రజక సంఘం ఆధ్వర్యంలో మడేల్ స్వామి గుడి, బేతవోలు రోడ్డులో యాదవుల కులస్తుల గంగమ్మ దేవాలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠ ఉంటుందని వారు తెలిపారు. పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయాల కమిటీ సభ్యులు కోరారు.